REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 29-1-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 5



20 తేది జమీన్‌రైతు కార్యాలయ భవనంలో పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్ఠి జరుపుతున్న మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

## భావ తరంగాలు



## స్వతంత్రపార్టీ హరిజన శాసన సభ్యుడు శ్రీ కొత్తపల్లి పున్నయ్య కాంగ్రెస్ ప్రవేశం

### ఇంతకాలం ద్వేషించిన కాంగ్రెస్ శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రికాగానే అభిమాన పాత్రమైందా?

శ్రీకాకుళంజిల్లాకు చెందిన హరిజన శాసన సభ్యుడు శ్రీ కొత్తపల్లి పున్నయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారని వార్త. వీరు స్వతంత్ర పార్టీ సభ్యులు. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు. పార్టీ మారారు కాబట్టి ఆపార్టీ అభ్యర్థిగా వచ్చిన పరిషత్తు ఉపాధ్యక్షతకుకూడా పున్నయ్య రాజీనామా యిచ్చారట.

వీరు స్వతంత్రపార్టీనుండి ఎందుకు బయటకు పోతున్నది తెలియదు. కాని పత్రికలలో వచ్చిన వార్తలు యదార్థమైతే, వారి రాజీనామాకు కారణం "ఒక హరిజనుడు ముఖ్యమంత్రి అయినప్పుడు ఏ హరిజన శాసనసభ్యుడు అతనికి వ్యతిరేకమైన పార్టీలో వుండుటకు కారణం కనుపించదు" అనేది వారి అభిప్రాయంగా కనబడుతుంది.

*

పున్నయ్యగారు పార్టీమారినందుకు ఆక్షేపించవలసిన అవసరం లేదు. కొత్తపల్లి పున్నయ్య పార్టీలుమారడం క్రొత్తగాదు. అదీగాక పార్టీలు మారడమనేది పున్నయ్యగారి కొక్కరికే సంబంధించిన విషయంకూడా కాదు. అధికారంలోవున్న పార్టీ తలుపులు ఎప్పుడైతే "వెల్కం" బోర్డుతో బాహాటంగా తెరిచివుంచబడినవో, ఆనాటినుండి యీ రాజకీయ మతాంతరీకరణం స్వేచ్ఛగా సాగుతున్నది. పార్టీల ప్రాబల్యం పోయి వ్యక్తుల ఆధిక్యత హెచ్చినదనడానికి; అధికార ఆయస్కాంత పరిధానికి ఆకర్షింపబడని రాజకీయవాది చాల అరుదు అనడానికి అనుదినం జరుగుతున్న యీ పార్టీల మార్పులే నిదర్శనం. బలంలేని, పార్టీ యంత్రాంగంలేని చిన్నచిన్న పార్టీలకు చెందిన పరిత్యాగులున్న వ్యక్తుల అవసరం వుంటే ఆశ్చర్యంలేదుగాని, అధికారం చేతబట్టుకున్న కాంగ్రెస్ యిలాంటివి ప్రోత్సహించడం విపరీతంగా, విచారకరంగా వుంటుంది.

*

పున్నయ్యగారు కాంగ్రెస్‌లో చేరడం విశేషంగాదు. కాని వారు ఏ దృక్పథంతో చేరుతున్నారో అది గమనించదగిన విషయం. పున్నయ్యగారి అభిప్రాయం ప్రకారం, ముఖ్యమంత్రి అయినవ్యక్తి ఏ కులస్థుడైతే, ఆ కులస్థులందరూ అతని పార్టీలో చేరా లన్నమాట! ఇది చాల ప్రమాదకరమైన ధోరణి. చదువుకున్న, సంస్కారమున్న, రాజకీయాలలో అనుభవమున్న పున్నయ్య వంటి యువకులు యిలాంటి సంకుచిత మనస్తత్వానికి లోనుగావడం శోచనీయం.

పున్నయ్యగారు వెలిబుచ్చిన యీ అభిప్రాయంవల్ల ఒక ముఖ్యమైనప్రశ్న పుడుతున్నది. ఇంతకాలంగా కాంగ్రెస్ హరిజనులకు యిస్తున్న ప్రాధాన్యాన్ని, చేస్తున్న సహాయాన్ని హరిజనులు గుర్తించలేదని దీనివల్ల స్పష్టమౌతున్నది. కేవలం ముఖ్యమంత్రిత్వమే హరిజనులలో కాంగ్రెస్‌పట్ల విశ్వాసాన్ని కలిగించే మార్గమైతే, హరిజనాభ్యుదయంపట్ల యింతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వాలనుసరిస్తున్న విధానం నిష్ప్రయోజనమైనదిగా భావించవలసి వుంటుంది. సామాన్య హరిజనుల భావాలెట్లున్నవో గాని, హరిజన శాసనసభ్యుల ఆలోచనారీతులుమాత్రం పున్నయ్యగారు అనుసరించిన వైఖరివల్ల స్పష్టమౌతున్నది. ఆంధ్రదేశంలోని రాజకీయవాదులలో రాజకీయాలంటే, కుల వర్గ తత్వాలే ప్రాధాన్యం వహిస్తున్నాయనడానికిది యింకొక నిదర్శనం. ఇలాంటి తత్వం రాజకీయవాదుల హృదయాలనుండే గాక, ప్రజల మనస్సులనుండికూడా పూర్తిగా పోనిదే రాష్ట్రానికి, దేశానికి ముక్తి వుండదు. ఇలాంటి మనస్తత్వంగలవారు ఏ పార్టీలోవున్నా ఆ పార్టీ ముందుకు పోగలేదు.

హరిజనుడు ముఖ్యమంత్రి అయితే, అందుకు హరిజనులు సంతోషించవచ్చు. కాంగ్రెసులో ఏ కులంవాడైనా, ఏ వర్గంవాడైనా మహోన్నత స్థితికివచ్చే అవకాశమున్నదనే సదభిప్రాయం కలగవచ్చు. కాని యీ సదభిప్రాయం— కాంగ్రెసు యింతకాలంగా హరిజనులకు సేవచేస్తున్నప్పుడు కలుగకుండా— యిప్పుడు కలుగడమే ఆశ్చర్యం. కాంగ్రెస్ ఎప్పుడూ హరిజనులకు ప్రాధాన్యమిస్తున్నది. వారి ప్రాతినిధ్యానికి రిజర్వుడు స్థానాలేర్పరచింది; ఆ అవకాశాన్ని మరొక పదేళ్లు పొడిగించింది; కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలలో విధిగా ఒక హరిజనునికి స్థానమిస్తున్నది; విద్యలో, వుద్యోగాలలో, గృహవసతి యిత్యాది అనేక విషయాలలో హరిజనులను ప్రత్యేకాభిమాన దృష్టితో చూస్తున్నది. ఇంత చేస్తున్నప్పుడు కాంగ్రెస్ పట్ల హరిజనులకు భక్తి ఏర్పడకుండా, విశ్వాసం కలుగకుండా, కాంగ్రెసులోని ముఠా కొట్లాటలలో లభించిన ముఖ్యమంత్రిత్వం తర్వాత అభిమానం ఏర్పడుతున్నదంటే, ఆ అభిమానం ఆ ముఖ్యమంత్రిత్వంవుండే వరకే నని భావించుకోవలసి వుంటుంది. ఇలాంటి మనస్తత్వంగల హరిజనుల అభిమానం, సహకారం శాశ్వతం కాదనేది కాంగ్రెసు గుర్తించకపోదు.

*

కొత్తపల్లి పున్నయ్య రాజకీయాలలో ప్రవేశించింది మొదలు లచ్చన్న అనుయాయుడు, రంగా పక్షీయుడు. విద్యార్థి కాంగ్రెసులో వున్నప్పుడే, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా రంగాగారు పున్నయ్యను కార్యవర్గ సభ్యునిచేసి ఎంతో ప్రాధాన్యమిచ్చారు, అభిమానంచూపారు. ఇలాంటి కాంగ్రెస్ చరిత్ర, అనుభవములేని యువకుల్ని రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుని చేశారనే విమర్శలకు ఆనాడు రంగాగారు గురైనారు. అప్పటి నుండి పున్నయ్య వారితోనే వున్నారు. లోక్‌పార్టీ ఎన్నోసార్లు పొరపాట్లు చేసింది;

—తరువాత 7-వ పేజీలో

## తిరుపతిలో శ్రీ మోదీ

## నాల్గురోజుల్లో 1096 కంటి ఆపరేషన్లు!



నేత్రదాత శ్రీ యం. సి. మోదీ తిరుపతి క్యాంపులో, 21-1-60 నుండి నాల్గు రోజులలో 1096 కంటి అపరేషన్లు చేశారు. ఇందులో సుమారు 800 కేటరాక్టు (నీరుకాసులు) అపరేషన్లు. శ్రీ మోదీ యిప్పటివరకు నిర్వహించిన ఏ క్యాంపులోను యిన్ని అపరేషన్లు చేయలేదు.

ఫోను : 280. గ్రామ్స్ : నిర్మల.

నిర్మల

| | | |
|---|---|---|
| స్పెషల్ వక్కపొడి | 1 వీశ | రూ. 12–00 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 1 పా. | 3–25 |
| స్పెషల్ కాఫీపొడి | 1 పా. | 3–50 |
| హోటల్ స్పెషల్ | 1 పా. | 3–25 |

అన్నిరకముల కాఫీగింజలు - ఆధునాతనమైన ఫాన్సీసామానులు సరసమైన ధరలకు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

## కనుపూరుకాల్వ ప్రారంభోత్సవం లేదు

కనుపూరు కాల్వ ప్రారంభోత్సవం ఫిబ్రవరి 2 తేది జరుగవలసి వుండెను. కాని కొన్ని కారణములవల్ల అది వాయిదా వేయబడింది.

కాని కాల్వతవ్వకార్యం నిల్వదు. ఈ సంవత్సరానికి కాంక్షణ చేయబడిన 6 లక్షల రూపాయలు వుద్యోగుల గృహవసతి మున్నగు వాటిపై ఖర్చుపెట్టబడుతుంది. ఈ స్కీము మూడవ ప్రణాళికలో చేర్చబడుటకే యీ మొత్తం కేటాయించబడిందనే విషయం పాఠకులకు తెలిసిందే. దీనితోపాటు కావలి కాల్వస్కీముకూడా మూడవ ప్రణాళికలో చేర్చబడుతుందని ఆశింపబడుతున్నది.

## రేబాల సుమిత్రమ్మ కేన్సరు వార్డు

మద్రాసు అడయారులోని కేన్సరు చికిత్సాలయంలో, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి గారు, తన పతివ్రత స్వర్గీయ సుమిత్రమ్మ గారి పేర, ఒక పిల్లలవార్డు నిర్మించి యిచ్చారు. ఈ వార్డు ప్రారంభోత్సవం శ్రీమతి ఇందిరా గాంధీ గారిచే గతవారంలో జరుపబడింది.

శ్రీ లక్ష్మీనరసారెడ్డి గారు యిదే ఆస్పత్రిలో 25 వేల రూపాయల విరాళంతో కీర్తిశేషులైన తన మాతాపితల పేరుతో ఒక వార్డు నిర్మించియిచ్చి వున్నారు. ఈ క్రొత్త వార్డుకు వీరు 15 వేలివ్వగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రధాని జాతీయనిధి నుండి మొత్తం 45 వేల రూపాయలు విరాళమిచ్చి 60 వేల రూపాయలతో యీ వార్డు నిర్మాణం జరిగింది.

మండల, రాష్ట్ర అవధులు దాటిన శ్రీ లక్ష్మీనరసారెడ్డి గారి వదాన్యతను కొనియాడుతూ, నెల్లూరుపట్టణ వైద్యాలయాలకు కూడా తన ఔదార్య భాగ్యాన్ని ప్రసాదింపవలసిందిగా కోరుతున్నాము.

## కలరా - మశూచి

నెల్లూరుతాలూకా రామయపాళెంలో కలరావల్ల ఒకరు మరణించడంతప్ప, జిల్లాలో మరెక్కడా లేకపోవడం సంతోషకరమైన విషయం.

ఆరోగ్యశాఖాధికారుల లెక్కల ప్రకారం మశూచి వున్నట్లు చెప్పబడడంలేదు కాని నెల్లూరుపట్టణంలో మశూచి బాగా వ్యాపించి వుంది. నెల్లూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసరు తక్షణం శ్రద్ధవహించవలసినదిగా కోరుతున్నాము.

## బజారు ధరలు

నెల్లూరు, జనవరి 28.

| | | |
|---|---|---|
| పాత మొలగొలుకులు | పుట్టి 1-కి | 380- 0-0 |
| క్రొత్త ,, | ,, | 320- 0-0 |
| క్రొత్త జి. బి. | ,, | 320-0-0 |
| కేసర్లు | ,, | 295-0-0 |
| మొ|| బియ్యం కేజీలు 166 కు|| | | 52- 0-0 |

## నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్ట క్రింద | 2. 3 అ. |
| సంగం | ఆనకట్ట మట్టం |
| కనిగిరి రిజర్వాయరు | 21. 45 ,, |
| సర్వేపల్లి ,, | 10. 2 ,, |
| నెల్లూరు చెరువు | 16. 45 ,, |

## పంచాంగం

జనవరి 29 తేది మొదలు ఫిబ్రవరి 26 తేదీ వరకు మాఘమాసము.

### ముహూర్తములు

ఫిబ్రవరి 7, 10, 13, 15, 17, 18, 22, 24 తేదీలు ముహూర్తదినములు.

### జనవరి తిథులు

| | | |
|---|---|---|
| 30 శని | విదియ | ఉ 9-10 గం. వ. |
| 31 ఆది | తదియ | ఉ 8-10 గం. వ. |

### ఫిబ్రవరి తిథులు

| | | |
|---|---|---|
| 1 సోమ | చవితి | ఉ 7-36 గం. వ. |
| 2 మంగళ | పంచమి | ఉ 7-43 గం. వ. |
| 3 బుధ | షష్ఠి | ఉ 8-18 గం. వ. |
| 4 గురు | సప్తమి | ఉ 9-21 గం. వ. రథ సప్తమి |
| 5 శుక్ర | అష్టమి | ఉ 10-47 గం. వ. |

.. నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

## భావ తరంగాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌నుండి బయటకువచ్చింది; తిరుగా చేరింది; మరలా బయటబడింది. పున్నయ్య గారుకూడా వారితోపాటు యిన్ని పార్టీలు తిరిగారు. నిన్న మొన్న డెమొక్రటిక్ పార్టీనుండి స్వతంత్ర పార్టీలో చేరారు. ఇక్కడు తిరుగా కాంగ్రెస్‌లో ప్రవేశిస్తారేమో. ఇన్ని సంవత్సరాలు ద్వేషించిన కాంగ్రెసు, యీనాడు సంజీవయ్య గారు ముఖ్యమంత్రి అయినప్పటికీ పున్నయ్యకు అభిమానపాత్రమైనదన్నమాట! హరిజనుడు ముఖ్యమంత్రి అయినందుకు కాంగ్రెస్‌లో చేరుతున్నాననిగాకుండా స్వతంత్రపార్టీ టిక్కెట్, కాంగ్రెస్ సామ్యవాద విధానాలపట్ల విశ్వాసంకలిగి చేరుతున్నానని. పి. వి. జి. రాజా గారు చేసినట్లు ప్రకటన చేసి వుంటే ఎంతో సంతోషించేవారం. రాజకీయాలకంటే సంకుచిత కులాభిమానం పున్నయ్య విషయంలో ప్రాధాన్యం వహించడం విచారకరం.



## అమ్మకమునకు యిల్లు

* * * *

నెల్లూరు మూలాపేట రామిరెడ్డిపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా డోర్ నెం 24/8 రు గల యిల్లు, ఖాళీస్థలము, పెంకుటిల్లు మిద్దె మొత్తం 14 అంకణములు అమ్మకమునకు సిద్ధముగాయున్నది. ఈ యింటియందు ఎలక్ట్రిసిటీ కూడా కలదు. కావలసినవారు ఈ క్రింది అడ్రసుతో సంప్రదించగలరు.

యం. చక్రపాణి,
C/o యం. లక్ష్మయ్య.
డోర్ నెం 314 P/L 24, బట్టాడి పాళెం,
మూలాపేట – నెల్లూరు.






విడుదల:- ఆంధ్ర - శ్రీ గోపీకృష్ణఫిలిమ్సు—సీడెడ్ - పద్మాపిక్చర్సు—మైసూరు - ఏషియాటిక్ ఫిలిమ్సు కార్పొరేషన్.

# గ్రంథ సమీక్ష

( సమీక్షకు రెండు ప్రతులు పంపవలెను. —సం. జ. రై. )

## 'ఘృతాచి'

రచయిత: భైరవరపు త్రివిక్రమరావు; ప్రతులకు: గ్రంథకర్త పేర, 464 పొగతోట, నెల్లూరుకు వ్రాయవలెను.

మూల్యము రూ. 1-0-0.

నేడు విజ్ఞానశాస్త్ర పరిశోధనా శక్తిభావము దివిని భువిని ఏకము చేయుటకు, స్పుత్నిక్కులు, రాకెట్లు అను యంత్రములు విదేశీయులచే కనుగొనబడినవి. నవీనయంత్ర సృజనమును మనమున నుంచుకొని 'ఘృతాచి' యను చిన్న పద్యకావ్యము యువకవి భైరవరపు త్రివిక్రమరావుగారిచే రచింపబడినది. ఇందులోని కథాభాగము కల్పితము.

అయితే పాత్రలుమాత్రము పురాణప్రసిద్ధములే. ఒక రాక్షసుడు చంద్రలోకమున దాగుట, కోటి స్పుత్నిక్కులచటకు పోవుట, బృహస్పతి దేవతల మేలుగోరి తపమాచరించుట, రాక్షసుడు విష్ణురూపమును ధరించి, దేవేంద్రుని కడకరిగి, 'ఘృతాచి' యను నర్తకిని వంచనచే పరిగ్రహించుట, తుదకు విష్ణువే వివరము తెలిసికొని రక్కసుని పరిమార్చుట, ఘృతాచిని రక్షించుట అనెడి అంశములతో కథసాగియున్నది.

కథ ఊహామాత్రమే కాని అనుసరణ కాదు. సహజసిద్ధమైన కవితలో 'ఘృతాచి' అలరారినది. చదువరులకు కొలదిమాత్రము కాలములో కొంత విషయము తెలియగలదు. పుస్తకమంతయు పద్యములతో నిండినది. రచనలో రమ్యతకలదు. ఉదాహరణకు:

"శరము ప్రసన్నశోభిత మా
ఘమ్మును, పద్మదళంబులన్ బలెం
బరగెడు కన్నుదోయి ............
.......... అప్పరం
ధరపతి చెప్పజాలడు ఘృ
తాచిని కడుదిడు పిల్వనంపిన్—

అను పద్యములో ఘృతాచి వర్ణనము హృద్యముగ నున్నది.

భాషాభిమానులెల్లరు చదువదగిన నవ్యకావ్యము. త్రివిక్రమరావుగారు ముందుముందు వినూత్న కావ్యముల సృజింతురని ఆశిస్తాము.

## సంక్షిప్త రామాయణము

(మొదటిభాగము)

రచయిత: భైరవరపు త్రివిక్రమరావు; ప్రతులకు: గ్రంథకర్త పేర, 464 పొగతోట, నెల్లూరుకు వ్రాయవలెను.

వెల 0-6-0.

వాల్మీకి మహర్షిచే సంస్కృతమున రచితమైన రామాయణమును తెనుఁగున ఎందరో కవులు రచించిరి. రామునియందుగల భక్తిచేతనో, రామకథలోని మధురిమవలననో రామాయణము నిత్యనూత్నమైనది. అందుచేతనే రామాయణ మందరకు రమణీయమైనది.

సంక్షిప్తరామాయణము రామకథను సంగ్రహముగ వ్యక్తీకరించును. వెనుక ఎవరో రామాయణ కథాసారాంశమును 'కట్టెకొట్టె తెచ్చె' అని మూడుమాటల్లో అన్నారట. కాని ఏ తక్కువ లేక సంక్షిప్తముగ కథను మనకు వ్యక్తము చేయును. రచన సులభగ్రాహ్యముగ నున్నది. పద్యములకు కానీయక కథకుమాత్రము ప్రాధాన్యతనిచ్చి యుండు. అరణ్యకాండము వరకు వ్రాయబడినది. రచనారమ్యతకుదాహృతి కనుడు—

"అందు ప్రశస్తగాత్రముల్
యున్ గల ధన్యమూర్తి ఎత్తి క
న్యాదుగ మార్పిమార్పి భుజ
విక్రమశౌర్యద, హస్తలీలగా,
చండపవృత్త కార్ముకము
జంకక కట్టినభంగి కట్టి, ఇం
పొందగ మార్పి లాగగ వి
ఱుర్వి చలింపగ విల్లు ఫెళ్ళనెన్".

ఇందు ధనువు నెత్తిన రాముని మనము కనగలము.

ఇట్లే అప్పటప్పట రమణీయ భావములతో గూడిన పద్యములుగలవు. రామాయణ మహాకథను ఎవరెట్లు వ్రాసినను చవిపోదు. చెరకుగడ పంకలు నీరిపంతమాత్రాన తీపు తొలగదుగదా! యుద్ధకాండమును పూర్తిగావించి మరొక పుస్తకమును రచయిత వెలయించుగాక! —యస్. యన్.

# తిక్కన

శ్రీ కోట వీరాంజనేయశర్మ

ఉ. మహనీయమూర్తి! మంగళోజ్జ్వల
పద్యకథానవర్తి! వి
ద్యా మధువాహినీ ప్రథమ లక్ష్మణ
హేతుహిమాచలేంద్ర! శ్రీ
భామయకావ్యసాంద్ర! బలవత్తర
భారత భాగధేయ! నా
నామతశాస్త్ర సంగత గుణ
ప్రాటీకృత కీర్తిసంచయా!

ఎక్కడనుండి వచ్చినది
యింతటిపూర్వము లేని యింతగాఁ
జక్కదనంబు తెల్గునకు? తెల్గున
పక్కవిలోకమందు నీ
కొక్కనికే విశిష్టమగు మాహాత్మ్యము,
సద్రచనా ప్రసిద్ధియున్,
దిక్కనసోమయాజి! వినుతింపఁగ
వాక్కులు చాలవేలకో?

పిక్కటి యక్కరంబున
కొంకొక్కవిగంబున జీవమిచ్చి, వ
మ్యక్కమనీయ కావ్యము సమంచితరీతి
వెలార్చి, యోరికిన్
జిక్కని వాక్యబంధము సృజించి,
యపూర్వయశంబు తెల్గునన్
దక్కఁగఁజేసినట్టి కవిధాతవు,
కావ్యకళంకపర్వమై.

హరిహరనాథ పాదయుగళామల
హేమసమోజ్జ్వలస్థమై
దిరముగ నిల్పఁగా దగిన దివ్య
సుమంబుగ వాఙ్మయశ్రీ సం
పద - కదళ ఘుమంఘుమ బిధా
కలనారదతా చమత్కృతియా
సరసమగాఁగ భారతము వల్కితివో,
పదవేల పద్యముల్.

"కాపలేఁ కెల్లకెప్పు" యను
వానిగడించి మొదుంగ పెట్టి యు
ద్యానముకేదన్నో కలము!!
కల్పకము కవ్వాని గంధకళ్యాణిల్,
కాంతుల మందముర్పెవటు కల్పవరాలా,
పరపోక వెట్టెలోఁ
జూసిన లేఖ కావ్యరసముల్,
పెరవారల కిద్ది సాధ్యమే?

ప్రావ్యకదాస్య భావ బలపంకద
కన్నులదన్నుశక్తి నీ
కావ్యమునందు తొల్దొలుత
గాంచఁగనయ్యెను, తెల్గువాటికిన్
నవ్యకథంబులన్ నడిపి,
నాటికినేటికి వన్నెఁగూర్చు నీ
దివ్యకవిత్వశక్తి వినుతింప
పహాప్రముఖుండు నేర్చునే!

వాగనుశాసనుండు ప్రతిభన్
వెలయించిన కావ్యవల్లి నీ
వాగమృత ప్రవృష్టి నవపల్లవ
పుష్ప ఫల ప్రపూర్ణమై
తీఁగలుసాఁగి, శోభనముల
తెల్గు వనంబుఁ బాంధవ్యస్తులన్
రాగము నించఁజేంచితి నిరంతర
వాగ్రమణీ పదస్థితిన్.

అల్పమతుల్ గ్రహింపఁగల యట్టుల
నీ కవనంబు తెల్గులో
నిల్పిన యర్థసంపద? యశేష
భవంబుల పుణ్యమెంక్కడై
కల్పనసేయఁ గాఁగలుగు
కారణజన్ముఁడు గాక; పార్థుముల్
పల్చిన గాల్లు చాలునె? పద్యకళేదకో?
పక్కవిక్రమా!

పద్యమునందు గద్యమును, పద్యము
గద్యమునందు గూర్పునట్
హృద్యగరయున్, ప్రసాదగుణ తేజ్పడఁ
బల్కితి పల్కుపల్కునం
దద్యతి బాంధవులోక కవితాంకురవృద్ధికి
జీవనంబవై
ప్రోద్యదసంతధీబల మహోఘము,
నీయది తిక్కనప్రభూ!

ప్రక్కగనిల్చి భారతము వ్రాయఁగ
నుత్సుకతన్ రచించువాఁ
డెక్కడివాఁడు? మీరలని నింతకుఁబూర్వ
మెఱింగినట్టులే
చక్కని పల్కులన్ బలుకసాగెను,
తామును శీఘ్రమూఁదినా,
దొక్కడె, మీరలిద్దఱును
నూహాధరిమాత్మకమైనదే ప్రభూ!

వ్రాయఁగఁ బూన్కినాపితిరి,
బాగుగనున్నది; కాని, భారతా
మ్నాయముకొంత వ్రాసిన దన్నయు,
లేవమితోడఁ బూర్తిగా
వ్రాయుదురా? వ్యక్తృత్వ విరాజితమై
తగ నాటి యంతమున్
వ్రాయుదురా? యదేమిటి? విరాటము
కన్నులముందు నిల్చెడిన్?

పున్నెములెల్లప్రోగువడి
మూర్తి వహించిన భారతాంబకున్
నన్నయ నాచకేత్రమయి పద దగు
దక్షిణ నేత్రకరి వి
కృన్న; యపూర్వశక్తి నిలయంబులు
రెండును, వాటిమధ్య నె
ఱ్ఱన్న మహోదారభ్రుకుటిరై
పరిపూర్ణత నించు గావుతన్.

("ప్రపంచవాణి"నుండి)

RATNAMS 'N'-OIL
అంగవరములు జుట్టేదాకు, చిన్న వైద్యశాల తీసిన అద్భుతమైన అదా పూర్తి సౌఖ్యమును ఇచ్చి ... 30 ఏళ్ళ ప్రఖ్యాతిగలది. 1 సీసా రూ. 10/- లు వి. పి. 1-25. కావలసినవారు మొదట 1-25 పంపేది. ఇందులో స్పెషల్ రకం. అర్జెంటుగలవారికి రూ. 25/- లు.
డాక్టర్ రత్నం సన్స్. (Estd 1904)
నరసింహ పేటబిల్డింగ్స్, ఆజంపురా మార్కెట్ వద్ద
హైదరాబాద్ (దక్కన్) 2 A. P.

మన్నికగల పెన్నులకు

గ్యారంటీ రిపేర్లకు
పెన్‌కార్నర్, నెల్లూరు.

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేటు)లిమిటెడ్ మద్రాసు

పక్షవాతము - తిమ్మెర్లు -
మధుమేహములను
గ్యారంటీగ నమ్మతి చేయబడును.
ఉత్తరాలతో సంప్రదించండి.
వైద్య కళానిధి — కవిరాజ్:
కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాత స్పెషలిస్టు
కాకర్లవారివీధి — నెల్లూరు

కుష్టు బొల్లి
సర్వ మేహరోగములకు
గ్యారంటీ చికిత్స
రెడ్డికొ
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూర్పు గోదావరిజిల్లా.
బ్రాంచి: కాపువీధి. నెల్లూరు

# ఇతర జిల్లాలు

(4 వ పేజీ తరువాయి)

[illegible]

## ఒంగోలు – కొత్తపట్నం బస్సు ప్రమాదం

ఒంగోలు – కొత్తపట్నంమధ్య బకింగ్ హామ్ కాలువ సమీపాన ప్రయాణీకులతో వెడుతున్న బస్సు 28 తేది బోల్తాకొట్టింది. 14 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. వారిలో 9 మంది స్త్రీలు. 10 మంది ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

* * *

[illegible]

## పరిషత్ సమావేశాల్లో పొగత్రాగవచ్చునా?

[illegible]

## కౌన్సిలు సభ్యుడుగా శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి

[illegible]

## ★★ పల్లెలు ★★

(5వ పేజీ తరువాయి)

[illegible]

[illegible]

## కనిగిరి కమ్యూనిస్టు రాజీనామా

[illegible]

—యేలూరు మస్తానయ్య.

## కావలికాల్వ

(5వ పేజీ తరువాయి)

[illegible]

[illegible]

### గూడూరు డి. ము. కోర్టులో

S. Cs. 376 of 56. E. P. 99 of 59.

[illegible]

—పి. ప్రభాకరశాస్త్రి - అడ్వకేటు.

### తెనాలి సబ్ కోర్టులో

Madras City Civil Court File

O. S. 1083 of 56. E. P. 360 of 59.

[illegible]

—కోటంరాజు కృష్ణరావుపంతులు, వాదిఅడ్వకేటు.

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 155 of 58. E. P. 170 of 59.

[illegible]

—అప్పకాల రామనాథం–వాదిఅడ్వకేటు

### గూడూరు డి. ము. కోర్టులో

S. C. 1 of 1959. E. P. 146 of 1959.

[illegible]

— షెడ్యూలు —

(1) [illegible]

—సి. రామారావు, వాదిఅడ్వకేటు.

### చోడవరం డి. ము. కోర్టులో

O. S. 2 of 1958. E. P. 759 of 1959.

[illegible]

—కల్లూరి జగన్నాథం - వాదిప్లీడరు

## వార్తలు-వ్యాఖ్యలు

(3-వ పేజీ తరువాయి)

వస్తున్నారు. క్రుశ్చేవ్ పాల్గొంటోంటలపాటు మన దేశంలో గడుపుతారు. క్రుశ్చేవ్ రాక, జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతో ప్రాముఖ్యమైందని చెప్పక తప్పదు. అగ్ర రాజ్యాలవరకు వివిధ అంతర్జాతీయ సమస్యలతో మనం ప్రత్యక్షంగా జోక్యం పెట్టుకోవలదు పోయినప్పటికీ, ప్రపంచ శాంతిసాధనకు ఇండియా సాగిస్తున్న కృషివల్ల, శాంతి స్థాపనకు అమెరికా రష్యాలు రెండూ మన సహాయ సహకారాలు కోరుతున్నందున, వాటితో మనం సంబంధం పెట్టుకోకతప్పదం లేదు. అగ్రరాజ్యాలు భారత ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయాలకు ఎంతో విలువ యిస్తున్న సందానికి, రాబోవు సోవియట్ ప్రధానిరాక ప్రబల నిదర్శనం. అనేక క్లిష్ట సమస్యల్ని గురించి నెహ్రూతో క్రుశ్చేవ్ చర్చించనున్నారని తెలుస్తున్నది. మే నెలలో జరుగనున్న అగ్రరాజ్యాల సమావేశందృష్ట్యా పాశ్చాత్య రాజ్యాల వైఖరి ఎట్లున్నదీ నెహ్రూద్వారా క్రుశ్చేవ్ తెలుసుకోవచ్చు. తాను అనుసరిస్తున్న విధానాలకుగూడ నెహ్రూ ఆమోదాన్ని పొందుటకు క్రుశ్చేవ్ ప్రయత్నించవచ్చు. ఇండియా - చైనా సరిహద్దు వివాదంగూడా నెహ్రూ - క్రుశ్చేవ్ సమాలోచనలలో ప్రస్తావనకు రావచ్చు. క్రుశ్చేవ్ చైనాకు నచ్చచెప్పలేకపోతే, యిది పరిష్కారం కాదు. క్రుశ్చేవ్ సలహాను చైనా నాయకులు ఎంతవరకు పాటిస్తారో కూడా చెప్పలేము. కాని వీటన్నింటికంటే, క్రుశ్చేవ్ రాకలో మరొక రాజకీయ విశేషముంది. భారతదేశంపై చైనా సాగించిన దురాక్రమణ చర్యఫలితంగా, ఆశియా రాజ్యాలలో పోయిన కమ్యూనిస్టుల పలుకుబడిని ఎట్లయినా పునరుద్ధరించడానికి, క్రుశ్చేవ్ పర్యటన ముఖ్య సంకల్పంగా వుండవచ్చు.

## నేపాల్-భారత సంబంధాలు

నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా కూడ యిండియాకు విచ్చేశారు. ప్రాచీన కాలంనుండి యిండియా - నేపాలుల మధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొని వుండినవి. 1950 సంవత్సరంలో ఉభయదేశాలు స్నేహ ఒడంబడికను రూపొందించుకున్నవి. ఇటీవల కోసీ, గండక్ నదీలోయ ప్రాజెక్టుల మూలంగా ఉభయ దేశాలకు ప్రయోజనం కలిగే ఏర్పాట్లు జరిగినవి. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలోగూడ భారతదేశమే ఎక్కువ వ్యయభారం వహించింది. కొలంబో ప్రణాళిక, యితర స్కీముల ద్వారాను, యితర గ్రాంట్లుగాలది అప్పు రూపంలోగూడ ఆర్థిక సహాయాన్ని యిండియా ప్రభుత్వంనుండి నేపాలు పొందుతున్నది. అయినప్పటికీ, యింతకు పూర్వం వలెనే యిండియా - నేపాలు సంబంధాలు బాగాలేవు. నేపాలు రాజ్యాన్ని యిండియా దోపిడీచేస్తున్నదనే విషప్రచారాన్ని డాక్టర్ కె. ఐ. సింగ్ ప్రభృతులు సాగించుటద్వారా పరస్పరం అనుమానాలు ఏర్పడి వున్నవి. టిబెట్ సరిహద్దుల్లో యిండియా చైనాలమధ్య తటస్థ రాజ్యంగా వుంటున్నందువల్లను, యిటీవల హిమాలయ రాజ్యాల ఫెడరేషను ఏర్పరచాలనే చైనా ప్రతిపాదన దృష్ట్యాగూడా నేపాల్ వైఖరిలో కొంత మార్పు వచ్చింది. ఇటు ఇండియా వైపు పూర్తిగా అటు చైనా వైపు సంపూర్ణంగా వెల్లడికాక నేపాల్ సంకట స్థితిలో పడిపోయింది. నేపాల్ ప్రధాని ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూతో సమాలోచనలు జరుపుతున్నారు. వాటి వివరాలేమిటో తెలియడంలేదు కాని రాజధానిపౌరులు శ్రీ కోయిరాలాకు యిచ్చిన సన్మాన సందర్భంలో ఇండియా-నేపాలుల స్నేహ సంబంధాలను గురించి వారు ప్రసంగించటాన్ని బట్టి, యిండియాపట్ల నేపాలుకు యింకా స్నేహభావమే నెలకొనివుందని స్పష్టమౌతున్నది. ఇండియా పట్ల నేపాలు రాజకీయ నాయకులకున్న అనుమానాలుకూడ ఆధార రహితమైనవి. ఉభయ దేశాలకు యిరుగాను చైనా సమాన శత్రువు కాబట్టి యీ రెండు దేశాలమధ్య మైత్రీభావం గట్టిగా నెలకొనవలసివుంది. శ్రీ కోయిరాలా భారత సందర్శనం, ఇండియా-నేపాలు రాజ్యాల మైత్రిని సుదృఢం చేయగలదని సర్వత్రా భావించబడుతున్నది.

---

### ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో

నెల్లూరు S. C. 81/58. E. P. 445/59.


మెంటా గోవిందయ్య - పేరూరు శ్రీరాములు అండ్ కంపెనీ. ... —వాదులు.

పేర్ రంగనాథాచారి —ప్రతివాది.

పై కేసులలోని డిక్రీ ప్రకారం జప్తు కాబడిన ప్రతివాది గారి స్థావరాస్థి యేలంవరకులకు నిర్ణయించుటకు 15-2-60 తేదీన ఉదయం 10 గం॥కు వాయిదావేసినది. సదరు వాయిదాకు ప్రతివాది వ్యక్తిగాగాని - ప్లీడరుద్వారాగాని హాజరుకానంతట ఆతని పరోక్షమున నిర్ణయించబడును.

—టి. శ్రీరాములుశెట్టి,
వాది ప్లీడరు.


# ఎన్నో పరిశ్రమలు



# మెట్రిక్ పద్ధతి అవలంబిస్తున్నవి


1958 అక్టోబరు 1 వ తేదీన మెట్రిక్ పద్ధతి ప్రవేశపెట్టబడిననాడే దేశంలోని అనేక ముఖ్య పరిశ్రమలైన జనపనార, ఇనుము - ఉక్కు, వస్త్రాలు, సిమెంటు, కాగితం, ఉప్పు, కాఫీ, ముడి రబ్బరు, ఇంజనీరింగు, అయోరహిత లోహాలు మొదలైనవి ఈ పద్ధతి తూకాలు, కొలతలు అవలంబించ మొదలుపెట్టినవి.

అప్పటినుండి అనేక ఇతర పరిశ్రమలలో కూడా క్రమంగా ఈ పద్ధతికి పరివర్తన ఆరంభమయినది.

1959 అక్టోబరు నుండి కొబ్బరిపీచు పరిశ్రమలో ఈ పద్ధతి ప్రవేశపెట్టడానికి అనుమతి ఈయబడింది. పంచదార పరిశ్రమలో 1959 నవంబరు 1 వ తేదీ నుండి ఈ పద్ధతికి పరివర్తన ఆరంభమయినది.

వనస్పతి, పెయింట్ల పరిశ్రమలు కూడా 1960 ఏప్రిలు నెలనుండి ఈ పద్ధతి అవలంబించడంతో క్రొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది.

1960 ఏప్రిలు 1 వ తేదీనుండి పెట్రోలియం, తదితర పెట్రోలియం పదార్థాలు లీటర్లు, ఇతర మెట్రిక్ కొలతలలోనే కొలవడం జరుగుతుంది.



1960 ఆగస్టు నుండి ఈ పద్ధతి కస్టమ్సు, సెంట్రల్ ఎక్సైజు శాఖలలో కూడా అవలంబింపబడుతుంది.

మార్పు మన మంచికే ▶ **మెట్రిక్ పద్ధతి**

అంతటా ఒకే పద్ధతి—ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

DA 59/422


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.